బలమైన సైన్యాన్ని కలిగి ఉన్నను భారతదేశపు రాజవంశాలు ఈస్ట్ ఇండియా కంపెనీ ముందు ఓడిపోయిన వైనాన్ని పిల్లలకు తెలియజేయాలి. బ్రిటిష్ వారు విభజించు పాలించు నీతి గురించి తెలియజేయాలి మరియు భారతదేశ రాజవంశాల మధ్య ఉన్న విభిన్న భేదాల వల్ల ఈస్ట్ ఇండియా కంపెనీ సులభంగా విజయం సాధించి అనేక స్వతంత్ర రాజ్యాన్ని కైవసం చేసుకున్న తీరును తెలియజేయాలి. మన దేశ స్వతంత్ర రాజ్యాలు ఈస్ట్ ఇండియా కంపెనీ వశం కావడానికి కారణాలు పరిణామాలను అవగతం చేసుకోవాలి.

**3 కృత్యం:** 20వ శతాబ్దంలో జరిగిన ఏదైనా ఒక యుద్ధం గురించి వివరాలు సంగ్రహించి అందుకు గల కారణాలు మరియు పరిణామాలను రాయండి.

పిల్లలకు గత కాలపు యుద్ధాల పరిచయం ఉండటం ద్వారా నేటి యుగంలో జరుగుతున్న యుద్ధాల గురించి, టీవీ అంతర్జాలం మొదలగు మాధ్యమం ద్వారా వివరణ సంగ్రహించి జవాబును రాయడానికి ప్రేరేపించాలి ప్రస్తుతం జరిగిన రష్యా మరియు ఉక్రెయిన్ మధ్య జరిగిన యుద్ధం వీడియోలు చూపించాలి యుద్ధాల ద్వారా జరిగే పరిణామాల గురించి చర్చించాలి.

**మూల్యాంకనం:** అభ్యసన పత్రం 12 లోని కృత్యం 02ను మూల్యాంకన కృత్యంలా పరిగణించవచ్చును.

**అభ్యసన అంశం-11**

**14. బ్రిటిష్ వారి పరిపాలనలో వ్యవసాయంపై కలిగిన వివిధ పరిణామాలు.**

**అభ్యసన ఫలితం:** వ్యవసాయ క్షేత్రం పై ఉన్న పన్ను వసూలు పద్ధతి మరియు బ్రిటిష్ వారి పాలనా పరిణామాలను విశ్లేషించుట.

**ఉద్దేశాలు:**

- బ్రిటిష్ వారి పాలనలో వ్యవసాయ క్షేత్రంపై జరిగిన పరిణామాలు తెలుసుకొనుట.
- పన్ను రూపంలో రైతులను పీడించడం ఎలా జరుగుతుందని అర్థం చేసుకోవడం.
- ప్రస్తుత పాలనలో వ్యవసాయ క్షేత్రం పై ఉన్న పన్ను విధానాలను తెలుసుకుంటారు.

**అభ్యసన పత్రం 20**

**1 కృత్యం:** సారూప్యత మరియు వ్యత్యాసాలను గుర్తించుదాం!

రైతు వారి పద్ధతి జమీందారు పద్ధతి మరియు మహల్ వారి పద్ధతి మధ్య ఉన్న సారూప్యత మరియు భేదాల గురించి జాబితా తయారు చేద్దామా!

బ్రిటిష్ వారి పాలనలో ఉన్న వివిధ రీతుల వ్యవసాయ రైతులను పరిచయం చేయాలి పిల్లల చేతనే సారూప్యత మరియు భేదాలను పట్టి చేయుట.

**2. కృత్యం:** మీకు ఇచ్చిన భారతదేశపు భూపటంలో మద్రాసు, పశ్చిమ బెంగాల్ మరియు మధ్య భారత దేశపు ప్రాంతాలను గుర్తించండి.

భూపటం కృత్యాలను చేయించుట మరియు స్థలాలను గుర్తించుటను పిల్లలకు మార్గదర్శనాలు ఇవ్వాలి. దీనికి ముందు భారత భూపటంలో బ్రిటిష్ వారి పాలనలోని ప్రముఖ స్థలాలను గుర్తించునట్లు అవకాశం కల్పించుట.

**3 కృత్యం:** ఉపాధ్యాయుల సహాయం పొంది మాదరి భూ ఖాతాను(రికార్డు) గమనించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబు రాయట.

మనకు లభ్యం ఉన్న ఏదైనా నకలు భూమి పట్టాను పిల్లలకు అందించుట. అందులోని ప్రముఖ అంశాలను జాబితా చేయడానికి పిల్లలకు అవకాశం కల్పించాలి. ఏదేని రికార్డులలో ప్రముఖంగా గమనించవలసిన అంశాలను పిల్లలకు తెలియజేయుట ఉదాహరణ : భూమి పట్టాదారుని పేరు స్థలం అవధులు మొదలగునవి.

**4 కృత్యం:** మీ కుటుంబం వారిని రైతులను లేక ఊరి గ్రామ లెక్కాధికారిని కలిసి వివిధ రైతుల భూ రికార్డులను వాటి పేర్లను సంగ్రహించి పట్టి చేయాలి.

**5 కృత్యం:** నేటి కాలంలో రైతుల ఆత్మహత్యల గురించి వివిధ మాధ్యమాలలో ప్రసారమయ్యాయి దానికి సంబంధించిన వివరాన్ని ఎవరైనా రైతును సంప్రదించి రైతు ఆత్మహత్యకు బలమైన కారణాలను అడిగి తెలుసుకుని దాని పరిహరించుకోవడానికి గల సులభ విధానాలను తెలియజేయుట.

రైతులను సంప్రదించి రైతు ఆత్మహత్యకు సంబంధించిన విషయాలను సంగ్రహించుటకు పిల్లలకు అవకాశం కల్పించుట లేక స్థానిక రైతులతో సంవాదన ఏర్పాటు చేసి రైతు ఆత్మహత్యను నివారించుటకు గల మార్గోపాయాలను అందించుటకు పిల్లలకు చర్చ ఏర్పాటు చేసి తమ అభిప్రాయాలను చెప్పడానికి రాయడానికి అవకాశం కల్పించాలి.

**6 కృత్యం:** ఒకవేళ బ్రిటిష్ కాలంలో నీవు రైతువైతే ఏమి చేస్తుంటివి? మీ సొంత అభిప్రాయాన్ని తెలపండి.

ఈ అభ్యసన అంశం యొక్క వివరణను చర్చల ఆధారంగా రైతు గురించి పిల్లల తార్కిక ఆలోచన మరియు చింతనలను పంచుకొనునట్లు అవకాశం కల్పించాలి.

**మూల్యాంకనం:** అభ్యసన పత్రం 20 లోని 1 మరియు 5 ను మూల్యాంకన కృత్యంలా పరిగణించవచ్చు.

**అభ్యసనాంశం 12**

**15. భారత దేశపు ప్రథమ స్వాతంత్ర సంగ్రామం మరియు బ్రిటిష్ వారి పాలనా పరిణామాలు**

**అభ్యసన ఫలితం:** బ్రిటిష్ వారి పరిపాలన పరిణామాలు మరియు భారతీయుల ప్రతిక్రియలను విశ్లేషించుట.

**ఉద్దేశాలు:**

- భారతదేశపు ప్రథమ స్వాతంత్ర సంగ్రామానికి గల కారణాలను తెలుసుకొందురు.
- ప్రథమ స్వాతంత్ర సంగ్రామంలో కలిగిన మార్పులను అర్థం చేసుకొందురు.

**అభ్యసనా పత్రం 21**

**1 కృత్యం:** పాఠ్యపుస్తకంలోని భారత ప్రథమ స్వాతంత్ర సంగ్రామం గురించి చరిత్రను మీరు తెలుసుకున్నారు కదా? అలా అయితే దాని ఆధారంగా ఇచ్చినటువంటి ఖాళీ స్థలంలో ఒక చిన్న కథను రాద్దాం!

ప్రథమ స్వాతంత్ర సంగ్రామం గురించి వివరణ ఆధారంగా పిల్లలు తామే స్వయంగా కథ ద్వారా సారాంశాన్ని రచించుటకు ప్రేరేపించాలి కథ రచనకు కావలసిన మార్గదర్శనమును ఉపాధ్యాయులు అందించాలి.

**2 కృత్యం:** భారత ప్రథమ సంగ్రామంలో నీకు ఇష్టమైన అంశాలు ఏవి? ఎందుకు? మీ అభిప్రాయాన్ని తరగతి యందు అందరితో పంచుకోండి మరియు చర్చించండి.

భారత ప్రథమ స్వాతంత్ర సంగ్రామంలో పిల్లలకు ఇష్టమైన సంగతులను లేదా సంఘటనలను పంచుకోవడానికి అవకాశం కల్పించాలి మరియు ఆ సంగతులు పిల్లలకు ఎందుకు ఇష్టమైనది? అని అడగాలి పిల్లల అభిప్రాయాలను గౌరవించి భారత స్వతంత్ర సంగ్రామం గురించి వాస్తవ అంశాలను స్పష్టపరుచుట.

**3 కృత్యం:** భారతదేశంలో బ్రిటిష్ వారు చేసిన వివిధ పరిణామా క్రమములను మరియు అందుకు సంబంధించిన కొన్ని ప్రముఖ మార్పులను ఇవ్వడమైనది వాటిని సరి అయిన స్థలంలో జతపరచి రాయండి.

జతచేసి రాయడానికి సరియైన మార్గదర్శనం ఇవ్వాలి ప్రతి ఒక్క పరిణామ క్రమములను పిల్లలతో చర్చించి బ్రిటిష్ వారి కాలంలో జరిగిన వాటిని ఈనాటికీ అవి అస్తిత్వంలో ఉన్నాయా అనే విషయాన్ని తెల్పాలి. సంస్కరణ క్రమములు పిల్లలకు ఇష్టమైతే ఎందుకు? ఇష్టమయ్యాయి అనే విషయాన్ని పిల్లలను అడిగి తెలుసుకోవాలి. అంతిమంగా బ్రిటిష్ వారి సేవలు దాని పరిణామాలు ప్రజలపై పరిణామాల గురించి విషయం సేకరించి ఉపాధ్యాయులు క్రోడీకరించాలి

**అభ్యసన పత్రం 22**

**1 కృత్యం:** కింద ఇవ్వబడిన అతివాదులు, మితవాదులు వీరిని గుర్తించి విభజించి రాయండి.

**2కృత్యం:** స్వాతంత్ర పోరాటంలో అతివాదులు, మితవాదులు పోరాటంలో కలిగి మార్పులు మరియు పరిణామ క్రమములను పాఠ్యపుస్తకం చదివి వివరాలను సేకరించండి.

**3 కృత్యం:** మితవాదులు, అతివాదులు మధ్య ఉద్దేశం స్వాతంత్రాన్ని సంపాదించడం అయిననూ వీరిద్దరూ వేరువేరు ఉద్యమాలు చేయడం ఎందుకు? ఆలోచించి తరగతి యందు దీని గురించి ఉపాధ్యాయుల సహాయంతో చర్చ పోటీని నిర్వహించి, శాంతియుత భారతావనికి ఏ మార్గం మంచిదని చెప్పండి.

**4 కృత్యం:** ప్రస్తుత రోజులలో భారతదేశంలో జరిగిన ఏదైనా ఒక పోరాటం /ఉద్యమాలు /విప్లవం / సమ్మె గురించి వివరాలు సేకరించి దాని ఉద్దేశం మరియు పరిణామాలను రాసి మీ అభిప్రాయాన్ని తెలపండి.

**మూల్యాంకనం-**అభ్యసనా పత్రం 21 లోని 1 ని మరియు అభ్యసనా పత్రం 22 లోని 3వ కృత్యాన్ని మూల్యాంకనం కృత్యంగా పరిగణించబడుతుంది.

## అభ్యసనాంశం 13

## 16. సాంఘిక మరియు ధార్మిక సంస్కరణలు

**అభ్యసనా ఫలితం:** బ్రిటిష్ వారి పరిపాలనలో భారతదేశపు సాంఘిక మరియు ధార్మిక సంస్కరణలను గురించి తెలుసుకోవడం

**ఉద్దేశాలు:**

- బ్రిటిష్ వారి పరిపాలనా కాలంలో సాంఘిక మరియు ధార్మిక మూఢనమ్మకాలు తెలుసుకోవడం.
- సామాజిక మరియు ధార్మిక సంస్కర్తల శ్రమ మరియు వారి సంస్కరణల గురించి అవగాహన చేసుకొనుట.
- ప్రస్తుత రోజులలో సాంఘిక మరియు ధార్మిక మూఢనమ్మకాలపై అభిప్రాయం పంచుకొనుట.

**అభ్యసనా పత్రం 23**

**1 కృత్యం:** కింద ఇవ్వబడిన ఖాళీ స్థలంలో బ్రిటిష్ వారి పరిపాలనా కాలంలో ప్రముఖ సాంఘిక సంస్కర్తల చిత్రాలను సంగ్రహించి వారి పేర్లను రాయండి.

చిత్రాల సంగ్రహించడానికి కాలావకాశం ఇవ్వాలి చిత్రాల జతకు పుస్తకాల సహాయంతో పిల్లల విషయాలను సంగ్రహించి గుంపులుగా విభజించి ప్రతి గుంపు ద్వారా ఒక్కొక్కరితో ఒక్కొక్క సాంఘిక సంస్కర్తల గురించి అభిప్రాయాన్ని పంచుకోవడానికి సమయం మరియు అవకాశం కల్పించాలి.

**2. కృత్యం:** క్రింద కొందరి సాంఘిక సంస్కర్తలకు సంబంధించిన సంస్థల పేర్లు ఇవ్వడం జరిగింది మీరు అవి ఏ సంస్కర్తలకు సంబంధించిందని దాని ప్రధాన తత్వాలు ఏమిటి? మరియు ఆ సంస్థ యొక్క సంస్కరణను పట్టి చేయగలరా.

సంఘసంస్కర్తలు స్థాపించిన సంస్థల ఉద్దేశాలు మరియు మహత్వాన్ని అర్థం చేసుకొనుట వారి తత్వాలు నేటికీ కూడా ఎలా ఆదర్శమయ్యాయి అని తెలపాలి మరియు వారి తత్వా దర్శాలను అవగాహన చేసుకుని పిల్లల తార్కిక ఆలోచనలను తెలుసుకొని తత్వ ఆదర్శాలను పాటించడం పిల్లలకే వదలాలి.

**3 కృత్యం:** పిల్లలూ ఈ కాలంలోనూ మన చుట్టుప్రక్కల అనేకమైన ధార్మిక రాజకీయ మొదలగు అనేక క్షేత్రాలలో సంస్కరణ చేయడానికి గాను అనేక సంఘటనలు కార్య నిర్వహిస్తున్నాయి, కదా! అలాగైతే మీరు ఏదైనా 5 ప్రముఖ సంస్థల పేర్లను తెలుసుకొని వివరాలను సంగ్రహించి దాని ప్రముఖ ఉద్దేశాలను రాయగలరా?

సాంఘిక మరియు ధార్మిక మూఢనమ్మకాలు మరియు ఆచరణలు అన్నీ కాలాల్లోనూ ఉన్నాయని అవగాహన చేయాలి. వీటి సంస్కరణల కోసం నేడు కార్యనిర్వహిస్తున్న స్వయంసేవ సంస్థల పరిచయం చేయాలి.

**మూల్యాంకనం**-అభ్యసనా పత్రం 23 లోని 2వ కృత్యాన్ని మూల్యాంకన కృత్యంగా పరిగణించవచ్చు.

## అభ్యసనాంశం 14

## 17. గాంధీ యుగం

**అభ్యసన ఫలితం**-స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ గారి అహింసా మార్గాన్ని తెలుసుకోవడం.

**ఉద్దేశాలు:**

- స్వాతంత్ర ఉద్యమాలలో గాంధీజీ గారి పాత్ర గురించి తెలుసుకొనుట.
- గాంధీ గారి సత్యం అహింసా మార్గాలు స్వాతంత్ర ఉద్యమాలలో ఎలా ప్రాధాన్యతను పొందాయి అని అర్థం చేసుకొని తమ జీవితంలో వాటిని పాటించినట్లు ప్రేరేపించాలి.
- స్వాతంత్ర ఉద్యమాలలో గాంధీజీ గారి పాత్ర చాలా ప్రముఖమైనది సత్యం మరియు అహింస అనే రెండు అస్త్రాలు స్వాతంత్ర పోరాటంలో చాలా ప్రాధాన్యత పొందాయి ఇక్కడ గాంధీజీ గారి జీవనం పోరాటాలను మాత్రమే తెలుసుకోకుండా వారి తత్వ ఆదర్శాలను మన నిజజీవితంలో అలవర్చుకోవాలన్నది ఈ అభ్యసనా ఫలితం ఆశయంగా ఉన్నది.

**అభ్యసనా పత్రం 24**

**1 కృత్యం:** స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీజీ అహింసా మార్గాన్ని అనుసరించడం కారణం ఏమిటి? అది తెలుసుకొని మీ అభిప్రాయాన్ని తెలపండి.

గాంధీజీ గారు అహింసా మార్గాన్ని అనుసరించుటకు కారణమైన సంఘటనలు సన్నివేశాలు తెలుపుట మరియు పిల్లల అభిప్రాయాలను ఆధారంగా పెట్టుకుని చర్చించి అహింసా మార్గం యొక్క మహత్వాన్ని తెలుసుకొనుట.

**2 కృత్యం:** భారతదేశం స్వాతంత్ర్యం సంపాదనకు ఈ కింద ఇవ్వబడిన ఉద్యమాల కానుకలు ఏమిటి తెలియజేయగలవా?

కృత్యం, తరువాత అసహకారం మరియు చట్టఉల్లంఘన గురించి విశ్లేషించి గతకాలపు పోరాటంలో లేక ఉద్యమాలలో ఈ తంత్రాలు ఎంతవరకు సమంజసం అని చర్చించాలి.

**3 కృత్యం:** భారత స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న కర్ణాటకలోని ప్రముఖ నాయకుల చిత్రాలను సేకరించి ఇచ్చిన ఖాళీ స్థలములలో అతికించండి మరియు ఉపాధ్యాయుల సహాయాన్ని పొంది వారి పోరాటపు చరిత్రను క్లుప్తంగా రాసి చార్ట్ చేసి గోడ మీద వేసి ప్రదర్శించండి.

భారతదేశపు స్వాతంత్ర పోరాటంలో వివిధ ప్రాంతాలలోని నాయకులు పాల్గొన్న దానిని తెలుసుకోవాలి దీనికి తోడు దాని విషయాన్ని చిత్రంతోపాటు చార్టును చేసి వారి చరిత్రను తెలుసుకోవాలి ఇలాంటి నాయకులు మరియు పౌరులు ఎలా ఈ పోరాటంలో పాల్గొన్నారు అనే విషయాన్ని తెలుసుకోవాలి.

ఈ అభ్యసన అంశంలో గాంధీజీ జీవిత చరిత్ర మరియు పోరాటానికి సంబంధించిన వివరణను లేక వీడియోను ప్రదర్శించాలి.

ప్రస్తుతం జరుగుతున్న అనేకమైన రైతు పోరాటాలు విద్యార్థి ఉద్యమాలు కార్మిక ఉద్యమాలు ప్రజల జీవన విధానంపై ప్రతిరోజు ఎలా ప్రభావితం చేస్తాయి అనే విషయాలను పిల్లలకు తెలియజేయాలి కావున గాంధీజీ అనుసరించిన సత్యాగ్రహం తంత్రాలు శాంతి అహింసా మార్గం ఇవన్నీయు ఏదేని పోరాటంలో ఎక్కువ ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయని అర్థం చేసుకోవడం ఈ అభ్యసనాంశం యొక్క మూల ఆశయం.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం 24 లోని కృత్యాలలోని 2వ కృత్యంను మూల్యాంకన కృత్యంగా పరిగణించవచ్చు.

**అభ్యసనాంశం 15**

## 18. కర్ణాటక ఏకీకరణం మరియు సరిహద్దు వివాదాలు

| |
|---|
| **అభ్యసనా ఫలితం**: కర్ణాటక ఏకీకరణం పోరాటపు చరిత్ర మరియు సరిహద్దు వివాదాల గురించి తెలుసుకొనుట. |

**ఉద్దేశాలు:**

- ప్రస్తుత మన కర్ణాటక రాష్ట్రం ఏర్పడడానికి గల కారణాలు ఉద్యమాలు చరిత్ర గురించి తెలుసుకుందాం.
- సరిహద్దు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి అనే మనోభావాన్ని పిల్లలలో పెంచుట.
- కర్ణాటక రాష్ట్రం భాషాధారంగా రచించిననూ ఔద్యోగికరణం మరియు అభివృద్ధి పరంగా ప్రాంతాలవారీగా విభేదాలు ఉన్నాయి మన రాష్ట్రంలో వివిధ భాషల వారు ధర్మాలవారున్నారు కన్నడ భాష మాట్లాడు వారు వేరువేరు రాష్ట్రాలలో కూడా ఉన్నారు కావున భాష ఆధారంగా పరస్పర సంఘర్షణలు లేకుండా శాంతియుతంగా మరియు ఐకమత్యంతో రాజ్యాంగం ఆశయాలకు అనుగుణంగా సమానత స్వాతంత్రం మరియు భ్రాతృత్వం కలిగి ఉండాలి.

**అభ్యసనా పత్రం 25**

**1 కృత్యం:** కర్ణాటక ఏకీకరణ పోరాటంలో పాల్గొన్న ప్రముఖ వ్యక్తులు మరియు సంఘ సంస్థలను పట్టి చేయుట.

పాఠ్యపుస్తకం సహాయం ద్వారా కర్ణాటక ఏకీకరణలో పాల్గొన్న ప్రముఖ వ్యక్తులు

మరియు సంఘ సంస్థలను పట్టి చేయుట నేడు కర్ణాటకలో ఉన్న భాషా సంఘటనలను పట్టి చేయించి భాషను కాపాడుకోవడానికి ఈ సంఘటనలు చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి పిల్లలచే మాట్లాడుట.

**2 కృత్యం:** కర్ణాటక ఏకీకరణ పోరాటం గురించి ఒక కథను రచించండి.

కర్ణాటక ఏకీకరణ గురించి పాఠ్య పుస్తకం వివరాల ఆధారంగా పిల్లలే స్వతహాగా కథను కర్ణాటక ఏకీకరణం గురించి రాయడానికి ప్రోత్సహించాలి.

కథను ఎలా ప్రారంభించాలి? ఎలా పూర్తి చేయాలి? అనే విషయంపై మార్గదర్శనం ఇవ్వాలి.

**3 కృత్యం:** భారత భూపటం గీచి 1956 కంటే ముందు అస్తిత్వంలో ఉండు ముంబై మద్రాసు మైసూరు హైదరాబాదు మరియు కొన్ని ప్రాంతాలను గుర్తించి రాయండి.

భూపటం కృత్యాలలో స్థలాలను గుర్తించడానికి సహాయం అందించాలి మరియు 1956 కంటే మునుపు తర్వాత ప్రస్తుత కర్ణాటక భూపటం ఉపయోగించి మార్పులను గుర్తించడానికి సహాయం అందించాలి.

**4 కృత్యం:** కర్ణాటక రాష్ట్రం సరిహద్దు వివాదాలను పొందిన ఇతర రాష్ట్రాలు మరియు స్థలాలను పట్టి చేసి ఆ ప్రాంతాలను భారత భూపటంలో స్నేహితులతో కలిసి గుర్తించి తెలుసుకోండి.

భారతదేశపు భూపటంలో వివిధ రాష్ట్రాల సరిహద్దు వివాదాలు ఉన్న ప్రదేశాలను గుర్తించండి

సమస్యకు కారణాలు మరియు పరిహారాల గురించి చర్చించుట.

**5 కృత్యం:** నీ కుటుంబంలోని పెద్దలు మరియు ఉపాధ్యాయులతో చర్చించి తర్వాత కర్ణాటక సరిహద్దు వివాదాలను ఎలా పరిష్కరించుకోవాలి నీ సలహాను అందించు.

తరగతి గదిలో సరిహద్దు వివాదం సమస్యల పరిహారానికి ఉన్న మార్గాల గురించి పిల్లల సలహాలను పొందాలి. వాటిని క్రూడీకరించి అహింస మార్గాలు సరియైనవని మరియు మన నిత్య జీవితంలో జరిగే భూ వివాదాలు వ్యక్తిగత సంఘర్షణలు మొదలగు వాటికి శాంతియుతంగా మాట్లాడుకోవడం ద్వారా సరళ ఉపాయంతో పరిష్కరించుకోవాలని పిల్లలకు అవగాహన కావాలి.

**మూల్యాంకనం-** అభ్యసనా పత్రం 25 లోని కృత్యాలలో రెండవ మరియు నాలుగవ కృత్యాలను మూల్యాంకణకృత్యాలుగా పరిగణించవచ్చు.

**భూగోళ శాస్త్రం - అభ్యసనాంశం 16**

## 19. దిక్కులు

| |
|---|
| **అభ్యసన ఫలితం:** దిక్కులు గురించి తెలుసుకుంటారు మరియు ప్రతినిత్యం జీవితంలో అన్వయించుకుంటారు. |

**ఉద్దేశాలు:** దిక్కులను గుర్తిస్తారు మరియు ప్రతినిత్యం జీవనంలో ఉపయోగిస్తారు.

**అభ్యసన సామాగ్రిలు:** భూపటం దిక్సూచి

**ప్రక్రియ:** అభ్యసనానికి సహకరించు వారు మొదట దిక్కుల గురించి కొన్ని ప్రశ్నలు అడిగి పిల్లల ప్రతిక్రియలను పొంది పిల్లల పూర్వజ్ఞానాన్ని తెలుసుకొనుట తర్వాత దిక్కులను గుర్తించు కృత్యాల ద్వారా దిక్కులను పరిచయం చేయుట, దిక్సూచి ఉపయోగించి దిక్కులను గుర్తించడాన్ని తెలుసుకోవాలి. పిల్లలకు దిక్కుల ఆటను ఆడించుట భూపటాన్ని ఉపయోగించి స్థలాలను చెప్పి దిక్కులను గుర్తించు కృత్యాలను చేయించుట పాఠశాల మరియు తమ ఇంటి చుట్టు ప్రక్కల స్థలాలను దిక్కులను గుర్తించునట్లు చెప్పాలి దానికి తోడు దిక్కుల మహత్వాన్ని అర్థం చేయుట.

**అభ్యసనా పత్రం 26**

**1 కృత్యం:** దిక్కుల గురించి మీరు తెలుసుకున్నారు కదా! అలాగైతే మీకు ఎంతవరకు తెలుసు చెప్పండి చూద్దాం!

పిల్లల పూర్వజ్ఞానాన్ని తెలుసుకొని ఈ కృత్యం యొక్క ఉద్దేశం గురించి పిల్లలకు ప్రశ్నలను అడిగి జవాబు రప్పించుట.

**2 కృత్యం:** దిక్కులను గుర్తించుదామా!

చిత్రాలను గమనించడం మరియు దానిపై ప్రశ్నలు అడిగి దిక్కులను పిల్లలకు అర్థం చేసుకోవడానికి అవకాశం కల్పించాలి.

**3 కృత్యం:** దిక్కుల ఆటలను ఆడుదాం రండి.

పిల్లలకు సూచనలతో చిత్రం చూచి దిక్కుల ఆట ఆడునట్లు చెప్పుట. మరియు పాఠశాల మైదానంలో పిల్లలకు ఇలాగే ఆట ఆడించాలి.

**అభ్యసనా పత్రం 27**

**1 కృత్యం:** దిక్సూచితోపాటు ఆట ఆడుదాం రండి. దిక్సూచిని పిల్లలకు పరిచయించుట తర్వాత దిక్సూచిని ఉపయోగించి దిక్కులను గుర్తించినట్లు చెప్పాలి. దిక్సూచి సహాయం ద్వారా మీ పాఠశాల వివిధ భాగాలను గుర్తించుట. అవసరం ఉన్న చోట మార్గదర్శనాన్ని ఇవ్వాలి మరియు దిక్సూచి వాడుక మహత్వం గురించి చర్చించాలి.

**2 కృత్యం:** భూపటంలో దిక్కులను తెలుసుకుందాం. మరియు ప్రశ్నలకు జవాబిద్దాం. (సహాయానికి మీ దగ్గర భారత భూపటం ఉంచుకోండి)

రాజకీయ భూపటాన్ని నేలపై దిక్కుల క్రమంగా పెట్టడం చెప్పాలి తర్వాత కృత్యాలలో సూచించిన విధంగా దిక్కులను గుర్తించుటకు అవకాశం కల్పించాలి ప్రతినిత్యం జీవితంలో దిక్కుల ప్రాధాన్యతను గురించి అర్థం చేసుకొనుట.

ఇదేవిధంగా మీ ఊరు తాలూకా జిల్లా మొదలగు భూపటాలను ఉపయోగించుకుని మీ స్నేహితుల ద్వారా ఆటలాడుతూ దిక్కుల గురించి మరిన్ని విషయాలు సంగ్రహించడానికి అవకాశం కల్పించాలి.

- దీని గురించి తెలుసుకుందాం!

కట్టడాలను కట్టేటప్పుడు ప్రజలు దిక్కుల గురించి ఎక్కువగా జాగ్రత్త వహిస్తారు అందుకోసం పిల్లల జవాబు వెతకడానికి అవకాశం కల్పించి తర్వాత దాని వెనుకటి వైజ్ఞానిక కారణాలను పిల్లలకు తెలియజేయాలి.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం 26 లోని కృత్యాలలో రెండవ కృత్యాన్ని మూల్యాంకన కృత్యంగా పరిగణించవచ్చును.

**అభ్యసనాంశం 17**

**20. భూపటాలు**

| |
|---|
| **అభ్యసన ఫలితం:** భూపటాలను గీయడం నేర్చుకుని భూపటాలను చదవడం నేర్చుకుంటారు. |

**ఉద్దేశాలు:**

- బూపటాల అవసరం గురించి తెలియటం.
- భూపటాల రకాల గురించి వాటి విశేషాలు తెలియటం.
- భూపటాన్ని చదువుట మరియు రచించు కౌశల్యాన్ని పెంపొందించుకొనుట.

**ప్రక్రియ:** అభ్యసనకు సహకరించువారు మొదట భూపటాల గురించి ప్రశ్నలు అడిగి పిల్లల ప్రతిక్రియను చూచి పూర్వజ్ఞానాన్ని తెలుసుకొనుట పిల్లలను గుంపులుగా విభజించి భూపటాలను అందించి దాని అంశాలను గుర్తించడానికి సూచించాలి మరియు అందరూ ప్రకటించినట్లు ప్రేరేపించుట భూపటాల ప్రాధాన్యతను తెలుసుకోవడానికి అవకాశం కల్పించాలి. తర్వాత పిల్లలను గుంపులుగా విభజించి వివిధ రకాల భూపటాలు వాటి పంపకాల రకాలను ఇచ్చి వాటి మధ్య గల సారుప్యత బేధాలను గమనించినట్లు తెలియజేయుట భూపటాలు వేటిని సూచిస్తాయి అని స్పష్టత ఇవ్వాలి భూపటాలను చదివే కౌసల్యాన్ని అర్థం చేసుకొని తర్వాత భూపటాలను రచించడానికి కృత్యాలు కల్పించాలి ఇందుకు తగిన మార్గదర్శకాలు అందించాలి భూగోళం తరగతులలో భూపటాలు ఉపయోగించడం అత్యంత ముఖ్యమైనది భూపటాలు లేనిదే భూగోళం తరగతి బోధన అభ్యసన శూన్యం అని సహకరించువారు తెలియాలి.

**అభ్యసనా పత్రం 28**

**1 కృత్యం:** భూపటం ఒకసారి గమనించుదాం మరియు పట్టి చేద్దాం.

**2 కృత్యం:** భూపటం ఒకసారి చూసి చెబుదాం. (భారతదేశ రాజకీయ భూపటాన్ని ఉపయోగిస్తాం)

పటంలోని ప్రముఖ అంశాలను జాబితా చేయించడం మరియు అవి ఏమి సూచిస్తాయి అనే విషయాన్ని అర్థం చేసుకొనుట పిల్లలు పటాలు రచించినప్పుడు ఈ అంశాలను తప్పకుండా దాఖలు చేయుటను అభ్యాసం చేయించుట.

**అభ్యసనా పత్రం 29**

**1 కృత్యం:** భూపటాల వివిధ రకాల గురించి తెలుసుకుందాం!

పిల్లలను గుంపులుగా విభజించి వివిధ రకాల భూపటాలని ఇచ్చి గమనించి వాటిలో వ్యత్యాసాలను గుర్తించుట తర్వాత వాటి మీద చర్చ జరిపి భూపటాల రకాలను అర్థం చేసుకొనుట మరియు భూపటాల ద్వారా ఏ విషయాన్ని పొందవచ్చును అనే విషయంపై స్పష్టత ఇవ్వాలి మరియు భూపటాల ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలి పాఠశాల/అట్లాస్/పాఠ్యపుస్తకములోని వివిధ రకాల భూపటాలను ఉపయోగించి వివిధ కృత్యాలను ఏర్పాటు చేయాలి.

**సూచన:** మీరు గమనించదగు అంశాలు భూపటాల శీర్షిక, రంగు, గుర్తులు, స్కేలు, దిక్కులు మొదలగునవి.

**2 కృత్యం:** నేనే భూపాటాన్ని తయారు చేస్తా.

ఇచ్చిన క్లూను ఆదరించి ప్రతి ఒక్కరూ పటాన్ని రచించుటకు చెప్పాలి. అవసరం ఉన్నచోట మార్గదర్శనాలు ఇవ్వాలి. పిల్లలు రచించిన పటాలను ప్రదర్శించడానికి అవకాశం కల్పించాలి వాటి మీద చర్చ ఏర్పాటు చేయాలి.

**3 కృత్యం:** పటాల సంకేతాలను (చిహ్నాలను) ఉపయోగించి నీ పాఠశాల లేదా గ్రామం యొక్క కల్పిత పటాన్ని రచించవచ్చా?

పై కృత్యాల ఆధారంపై పిల్లలే పటాలను రచించినట్లు చెప్పుట.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం 29 లోని ఒకటి మరియు రెండవ కృత్యాన్ని మూల్యాంకన కృత్యంగా పరిగణించవచ్చును.

**అభ్యసనాంశం 18**

**21. భూ ఖండాలు**

**అభ్యసన ఫలితం:**

1. ప్రపంచ పటంలో ఖండాలు మహాసముద్రాలను గుర్తించుట.
2. అక్షాంశం రేఖాంశం మరియు నిర్దేశించిన అంశాలను ఉపయోగించుకొని భూపటం లేదా అట్లాస్ లో ఖండాలన్నింటిని వాటి స్థానాన్ని తెలుసుకొనుట.

**ఉద్దేశాలు:**

- భూపటాల ద్వారా భూకంధాలు సముద్రాల స్వరూపాలను తెలుసుకునుట.
- భూ ఖండాలు మరియు మహాసముద్రాలను భూపాటాలలో గుర్తించి ప్రతి ఒక్క లక్షణాలను అర్థం చేసుకొనుట
- అక్షాంశాలు మరియు రేఖాంశాలు లేకనే కచ్చితమైన స్థలాలను గుర్తించడం కాదు అదే విషయాన్ని తెలుసుకోవాలి మరియు గుర్తించుకోగలరు.

**అభ్యసనా పత్రం 30**

**1 కృత్యం:** పిల్లలూ పైన మనం భూఖండం మహాసముద్రాల గురించి తెలుసుకున్నాము కదా! ఇప్పుడు ఇక్కడ మనం విశ్వభూపటం ఇవ్వడం అయినది అందులో వాటిని గుర్తించండి తెలుసుకోండి.

**2 కృత్యం:** గోడ పై వేసిన ప్రపంచ పటంలో భూఖండాలు మరియు మహాసముద్రాలను స్నేహితులతో కలిసి గుర్తించి చెప్పండి.

కృత్యంలో ఇచ్చిన భూపటంలో పిల్లలు వివిధ ఖండాలు మహాసముద్రాలను గుర్తించుటకు మార్గదర్శనం ఇవ్వాలి తర్వాత తరగతి గది యందు పిల్లలకు భూపటాలను ఇచ్చి గుంపులతో చర్చించి ఖండాలు మరియు సముద్రాలను గుర్తించు ఆటను ఆడించాలి. ఉదాహరణ గుంపులో ఉన్న ఎవరైనా ఒకరు యూరోప్ ఖండం అని పలికినచో మిగిలిన వారు దానిని గుర్తించాలి. ఇలా ప్రతి ఒక్క ఖండాన్ని సాగరాన్ని దేశాలను గుర్తించు ఆటలను పిల్లలే ఆడి గుర్తించు నైపుణ్యాన్ని పొందాలి. దీనికి అందరూ సహకరించాలి.

**3 కృత్యం:** ఇచ్చిన ప్రపంచ అవుట్ లైన్ మ్యాప్ నందు భూఖండాలకు రంగు పూసి వాటికి పేర్లు పెట్టి మరియు మహాసముద్రాలను గుర్తించి రాద్దాం.

స్వయంగా పిల్లలే కృత్యాలను చేయడానికి అవకాశం కల్పించాలి.

ఈ అభ్యాసన పత్రాలలో భూఖండాలు ఎలా వ్యాప్తి చెందాయి మరియు అవి ఎలా దూరంగా జరిగిపోయాయి తెలియటం మరియు వీడియో ప్రదర్శించండి భూఖండ సిద్ధాంతాల గురించి పరిచయం చేయాలి.

**అభ్యసనా పత్రం 31**

**1 కృత్యం:** ఇచ్చిన భూపటంలో ప్రపంచంలోని ఏడు (7)ఖండాలు అక్షాంశ రేఖాంశాలను గుర్తించి రాయుట.

**సూచన:** ప్రతి భూఖండం ఏ ఏ అక్షాంశం మరియు రేఖాంశం నుండి ప్రారంభం చెంది అంత్యమవుతుందని గుర్తించి రాయండి.

(పాఠ్య పుస్తకం లేక ఉపాధ్యాయుల సహకారం పొందండి)

అక్షాంశం మరియు రేఖాంశాలను గుర్తించడం ద్వారా ఇవి లేనిచో నిర్దిష్ట ప్రదేశాలను గుర్తించడం సాధ్యం కాదు దీనికి సంబంధించి వివిధ దేశాల అక్షాంశ రేఖాంశాలను కల్పించి పిల్లలకు కృత్యాలు చేయించాలి.

**2 కృత్యం:** ఇచ్చిన ఆసియా ఖండం భూపటంలో భారతదేశం గుర్తించండి. భారతదేశానికి తూర్పున గల రెండు దేశాలు పశ్చిమానికి ఉన్న రెండు దేశాలు అలాగే ఉత్తర దక్షిణ దిక్కున రెండు దేశాలను గుర్తించి వాటి పేర్లు రాయండి.

దిక్కుల పరిచయం ఇదివరకే పిల్లలకు పరిచయం ఉంది కావున స్వయంగా పిల్లలే గుర్తించడానికి అవకాశం ఇవ్వాలి.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం 31 లోని కృత్యాలలోని ఒకటిని మూల్యాంకన కృత్యంగా పరిగణించవచ్చు.

**అభ్యసనాంశం 19**

**22.వాతావరణం మరియు శీతోష్ణస్థితి**

| |
|---|
| **అభ్యసనా ఫలితం:** అక్షాంశాలు వాతావరణం మరియు సహజ వృక్ష సంపదపై ఎలా ప్రభావం చూపుతుందని తెలియుట |

**ఉద్దేశాలు:**

- వివిధ ప్రదేశాలను పోల్చుట ద్వారా ప్రతి ఒక్క అక్షాంశ స్థానం అక్కడి వాతావరణం సహజవ వృక్ష సంపదపై ప్రభావం చూపుతుంది అనే విషయాన్ని స్థానిక పరిస్థితికి అనుగుణంగా అర్థం చేసుకొనుట.

**అభ్యాసనా పత్రం 32**

**1 కృత్యం:** మీకు ఇచ్చిన చిత్రంలో ప్రముఖ అక్షాంశాలను గుర్తించడం జరిగింది వాటి పేర్లను రాసి వాటి గురించి తెలుసుకో...!

గ్లోబు సహాయం ద్వారా ప్రధానమైన అక్షాంశాలను గుర్తించుటకు మార్గదర్శనం ఇవ్వాలి.

**2 కృత్యం:** కిందిభూపటంలో ప్రముఖ అక్షాంశాలు మరియు అవి సాగిపోవు ఖండాలను మరియు దేశాలను గుర్తించి పట్టి చేసి వేలాడదీయండి.

సూచన: (సహాయానికి పాఠ్యపుస్తకంలోని భూపాటాలను ఉపయోగించవచ్చు)

ఖండాలు మరియు దేశాలను గుర్తించడం ద్వారా ఆ ఖండం మరియు దేశాల వాతావరణాన్ని అక్షాంశం నుండి సులభంగా గుర్తించడం అనుకూలమవుతుంది అని తెలియజేయాలి.

**3 కృత్యం:** పిల్లలే స్వయంగా భూమి యొక్క వాతావరణం శీతోష్ణస్థితి వలయాలను గుర్తించి రంగు వేసి వాటి పేర్లను రాయండి. మరియు ఈ వలయాలలో వ్యాపించిన ఖండాలు మరియు దేశాలను తెలుసుకోండి.

తమ స్థానిక స్థితిగతులను బట్టి సూర్యుని కిరణాల ఆధారంగా శీతోష్ణస్థితి మండలాలను ఎలా విభజించబడినవి అని పిల్లలకు తెలియజేయాలి. మీరు నివాసం ఉంటున్న ప్రదేశాల శీతోష్ణస్థితి మరియు వాతావరణం ఎలా నిర్ణయించబడినది తెలియుట.

**4 కృత్యం:** పిల్లలకు కొన్ని ప్రపంచంలోని నగరాలు మరియు వాటి ఉష్ణోగ్రత జాబితా. కానీ ఒక సమయంలో ప్రాంతాల నుండి ప్రాంతాలకు ఎలా మార్పు చెందుతుందని అందుకు కారణం ఏమిటి? అడిగి తెలుసుకుని తరగతులో చర్చించండి.

గుంపు చేర్చ చేయటం మరియు పిల్లల అభిప్రాయాలను క్రూఢీకరించి మార్పుకు కారణాలను పట్టి చేయుట.

**5 కృత్యం:** పిల్లలే ప్రతి భూకండంలోని అక్కడి అక్షాంశం ఆధారంగా అక్కడి జంతుజాలం వృక్ష సంపద యొక్క వైవిధ్యతను చూస్తాము కదా! అలాగైతే మీ పాఠ్య పుస్తకం సహాయం ద్వారా అక్కడ కనబడు ప్రముఖమైన జంతువులు మరియు వృక్షాల పేర్లను పట్టి చేయండి.జీవులు మరియు వృక్ష సంపదను పట్టి చేయడం ద్వారా భూఖండాల మధ్య వ్యత్యాసాలను తెలుసుకుంటారు.మరియు ఇతర ఖండాలలో అవి ఎందుకు లేవు ఖండాల మధ్య గల వైవిధ్యతను తెలుసుకుంటారు మరియు మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో శీతోష్ణస్థితి కలిగి ఉండటం గమనించాలి శీతోష్ణస్థితిసే కాకుండా, పంటలు, ఆహార పద్ధతులు దుస్తులు మొదలగునవి. వీటి కారణాలు వెతకడానికి కార్య యోజన చేయడానికి పిల్లలకు సూచించుట.

**6 కృత్యం:** ఒకవేళ అంటార్కిటికా ఖండంలో కనబడు పెంగ్విన్ పక్షులు మీ ఊరిలోకి తెచ్చి వదిలితే పెంగ్విన్ పక్షులు ఏమవుతాయి? ఆలోచించి జవాబు ఇవ్వండి.

పిల్లలే చర్చించి, అలోచించి తెలుసుకుని జవాబు ఇవ్వడానికి అవకాశం కల్పించాలి తర్వాత పెంగ్విన్లు నివసించు ప్రదేశాలు అక్కడి వాతావరణం మరియు శీతోష్ణస్థితి పరిచయం చేసి ఇదే మాదిరిగా మరిన్ని జంతువులు మరియు వృక్ష సంపద గురించి కృత్యాలు ఏర్పాటు చేయుట.

**మూల్యాంకనం**-అభ్యసన పత్రం 32 లోని కృత్యాలలో ఐదు మరియు ఆరు కృత్యాలను మూల్యాంకన కృత్యంగా పరిగణించవచ్చు.

**అభ్యసనాంశం 20**

**23.ఆసియా ఖండం**

| |
|---|
| **అభ్యసనా ఫలితం:** ఆసియా ఖండపు ప్రముఖ లక్షణాలను చదివి తెలుసుకుంటారు. |

**ఉద్దేశాలు:**

- భూఖండాల పాత్ర సహజవృక్ష సంపద, జంతువులు, జనజీవనం, పరిశ్రమలు మరియు వనరుల గురించి అర్థం చేసుకోవాలి.
- భూఖండాలలో కనిపించు వివిధ దేశాల వైవిధ్యతకు కారణాలను తెలుసుకొని తమ దేశం లేక తమ సన్నివేశాలతో వాటిని పోలిక చేసి అర్థం చేసుకోవడం.

**అభ్యసనా పత్రం 33**

**1 కృత్యం:** చదివి తెలుసుకో మరియు మిగిలిన ఖండాల వివరణను సంగ్రహించి నివేదిక పత్రాలను సంగ్రహించండి.

ఇప్పుడే పైన తెలిపిన అభ్యసనాంశంలో ఖండాల గురించి అర్థం చేసుకోవడం ద్వారా మిగిలిన భూఖండాలకు కూడా ఇదే మార్గంతో లేక మీకు సరి అనిపించి ఇతర మార్గాల ద్వారా వివరణ పత్రాలను పిల్లలచే తయారు చేయుటకు మార్గదర్శనం చేయాలి. పిల్లలను ఆరు గుంపులుగా విభజించి ప్రతి గుంపుకు ఒక్కొక్క భూఖండం గురించి రాయడానికి చెప్పాలి తర్వాత ఆ వివరణ పత్రాలను తరగతి గోడపై పిల్లలకు కనపడునట్లు వేలాడదీయాలి.

దీని ద్వారా స్వయంగా పిల్లలు ఇతర వనరులను చదువుకొని వివరాన్ని సేకరించుటకు మరియు రాయుటకు నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుంటారు.

**మూల్యాంకనం:** అభ్యసనా పత్రం 33 లోని కృత్యాలలో ఒకటిని మూల్యాంకన కృత్యంలా పరిగణించవచ్చు.

**పౌరనీతి శాస్త్రం**

**అభ్యసనాంశం 21**

**24. రాజ్యాంగం అవసరం**

**అభ్యసనా ఫలితం:** ఒక రాజ్యాంగం అవసరం ఎంతైనా ఉంది దానిని అర్థం చేసుకుందురు.

భారత రాజ్యాంగ రచనా సమితి గురించి చదివి తెలుసుకొందురు.

రచనా సమితి గురించి తెలుసుకున్న తర్వాత అందులో మన కర్ణాటక రాష్ట్ర ప్రముఖ వ్యక్తుల గురించి పరిచయం చేసుకుందురు.

**ఉద్దేశాలు:**

- సంవిధానం ( రాజ్యాంగం) దేశం యొక్క ప్రాథమిక చట్టం దానిని అందరూ పాటించాలి.
- రాజ్యాంగ రచన సమితి యొక్క వివరాన్ని తెలుసుకొని మరియు రాజ్యాంగ రచనలు అన్ని వర్గ ప్రాంతాలను ప్రాధాన్యత ఇవ్వబడినది అని తెలియుట.
- పూర్వ పీఠిక యందు ప్రధాన అంశాలను మరియు తమ నిజజీవితంలో నైతిక విలువలను అలవర్చుకొనునట్లు చేయుట.

**అభ్యసన పత్రం 34**

**1 కృత్యం:** కథ చదువుదాం తర్వాత జవాబిద్దాం. కథ ఆధారంగా పైన ఇచ్చిన ప్రశ్నలకు చర్చించి లేక జవాబు ఇచ్చిన తర్వాత శాంతియుత సమాజం కోసం రాజ్యాంగపరమైన ప్రభుత్వం అవసరం

మరియు మనమందరం దానిని గౌరవించి కాపాడాలి అనే మనోభావాన్ని పిల్లల్లో పెంచాలి దీనికి వ్యతిరేకంగా నడుచుకున్నచో ఎటువంటి ఘటనలు సంభవిస్తాయి అనే విషయాన్ని పిల్లలకు తెలియజేయాలి.

ఉదా: ప్రాథమిక హక్కులు వాటి సంరక్షణ లేకపోతే ఏమవుతుంది అని తెలుసుకుంటాం.

**అభ్యసనా పత్రం 35**

**1కృత్యం:** రాజ్యాంగ రచన సమితిలో పాల్గొన్న కర్ణాటక రాష్ట్ర ప్రముఖ వ్యక్తుల చిత్రాలను ఇవ్వడం అయినది వీరి గురించి వివరాన్ని సంగ్రహించి తెలుసుకోండి రచనా సమితికి వివిధ ప్రాంతాల నుండి సభ్యులను ఎన్నుకోవడం అయింది తెలియజేయండి కర్ణాటక రాష్ట్రం నుంచి పాల్గొన్న సభ్యులను పరిచయం చేయించాలి.

**2కృత్యం:** పిల్లలు మీ పాఠశాల యందు శాలామం త్రి మండలితో కలిసి మీ పాఠశాల నీతి నియమాలను మీరే రచించండి దానిని పాఠశాల సూచన ఫలకాలలో ప్రదర్శించండి.

మొదటిరోజు పాఠశాల యందు ముఖ్య ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు మార్గదర్శనంతో పాఠశాల యందు విద్యార్థులందరితో శాలా మంత్రి మండల సభను ఏర్పాటు చేసి తమ పాఠశాలకు సంబంధించిన నీతి నియమాలను రచించుటకు వేదికను చేయగలగాలి.. మంత్రి మండలి సభ్యులు సూచించిన అంశాలను జాబితా చేయుట మరియు అందరి ముందు చదివి సూచనఫలకాలలో ప్రకటించాలి మిగిలిన పిల్లలు ఈ విషయంపై తగిన సలహాలు సూచనలు అందించడానికి అవకాశం కల్పించాలి.

రెండవ రోజు మంత్రి మండలి సలహా సూచనలను చర్చించి అంతిమ ముసాయిదాను సిద్ధం చేసి దానిని అంగీకరించాలి మరియు అది ఎప్పటినుండి అన్వయం అవుతుంది అని తెలుపుట ఉపాధ్యాయులు మార్గదర్శనం మాత్రం ఇవ్వాలి పిల్లలు రచించి ఏదేని నియమాలను అవును కాదు అని ఎప్పుడూ చెప్పరాదు. దీనికి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సంవిధానం (రాజ్యాంగం )లేదా పాఠశాల నియమాలు మొదలగు శీర్షికలను ఇవ్వవచ్చును.

**అభ్యసన పత్రం 36**

**1 కృత్యం:** ప్రతిరోజు మనం ప్రార్థన సమయంలో భారత రాజ్యాంగ ముసాయిదా పీఠికను చదువుతున్నాం కదా! అలాగైతే దాని ద్వారా మీరు ఏమి తెలుసుకున్నారు చెప్పండి? ప్రతిరోజు ప్రార్థన సమయంలో భారత రాజ్యాంగ పీఠికను చదివించుట మరియు ప్రతిరోజు ఒక్కొక్కటి ప్రముఖ అంశాల గురించి ఒక్కొక్క విద్యార్థి మాట్లాడడానికి అవకాశం కల్పించవచ్చు. ఉదా. భారతీయులమైన మనం గణరాజ్యం, సాంఘిక వాదం,సర్వ ధర్మ సమభావం, స్వాతంత్ర్య సమానత, మొదలగునవి. ఇవి అన్ని పాఠశాల పిల్లల సమక్షంలో నడుపుట చాలా మంచిది దీని ద్వారా రాజ్యాంగ విలువల పరిచయం మరియు దానిని పాటించుటకు ఉపాధ్యాయులు మార్గదర్శనం ఇవ్వాలి.

**2 కృత్యం:** రాజ్యాంగ పీఠిక యందు నీకు ఇష్టమైన రెండు నియమాలు ఏవి? ఎందుకు? తెలపండి.

**3 కృత్యం:** ఈ క్రింది రాజ్యాంగ పీఠికను ఇవ్వడమైనది దానిని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.

**4 కృత్యం:** భారత రాజ్యాంగ పీఠికలో మీరు గమనించిన ప్రముఖ పదాలను పట్టి చేయండి.

**5 కృత్యం:** రాజ్యాంగ పీఠికలో పొందుపరచిన పదాలను నీకు ఈయబడ్డాయి వీటి గురించి నీవేమీ అర్థం చేసుకున్నావు.

2 నుండి 5వ కృత్యాలను పిల్లలే చేయడానికి మార్గదర్శనం ఇవ్వాలి మరియు పిల్లల రాజ్యాంగ విలువల గురించి తెలుసుకొని దానిని పాటించడంతోపాటు తమ నిత్యజీవితంలో వాటిని అలవర్చుకొని పాటించుటకు సలహాలు ఇవ్వాలి ఈ అభ్యసనాంశం ప్రముఖ ఆశయమైనది. అందుకు ఉపాధ్యాయులు తగు మార్గదర్శనాన్ని అందించుట.

**మూల్యాంకనం-**అభ్యసనాంశం 21లో 34వ అభ్యసనా పత్రం ఒకటవ కృత్యాన్ని అభ్యసన పత్రం 35 లో రెండవ కృత్యాన్ని మరియు అభ్యసనపత్రం 36 లోని 5వ కృత్యాలను మూల్యాంకన కృత్యాలుగా పరిగణించాలి.

## అభ్యసనాంశం 22

## 25. ప్రాథమిక హక్కులు మరియు విధులు

**అభ్యసనా ఫలితం:** నిజజీవిత సన్నివేశాలకు ప్రాథమిక హక్కులు మరియు కర్తవ్యాలు గురించి వాటిని అన్వయించుకుని అర్థం చేసుకొనుట.

**ఉద్దేశాలు-**

- ప్రాథమిక హక్కుల ప్రాధాన్యతను అర్థం చేసుకొనుట మరియు ఇతరుల హక్కులను గౌరవించుట.
- తమ చుట్టు ప్రక్కల ప్రాథమిక హక్కుల ఉల్లంఘించడం ద్వారా న్యాయస్థానాల ద్వారా రక్షణ పొందవచ్చును అని అర్థం చేసుకోవడం.

### అభ్యసనపత్రం 37

**1 కృత్యం:** ఈ క్రింద ఇవ్వబడిన పట్టికలో ఇచ్చిన కొన్ని సన్నివేశాలు ఇవ్వడమైనది. ఆ సన్నివేశానికి తగిన ప్రాథమిక హక్కు ఏది అని పరిగణించడం తెలుసుకోవాలి.

**2 కృత్యం:** ఈ క్రింది సూచనలు ఏ ప్రాథమిక హక్కులకు సంబంధించినవి అని ఇచ్చిన బాక్సులో రాయండి ఏ ప్రాథమిక హక్కు ఉల్లంఘన అయిందని గుర్తించి జతపరచండి.

సన్నివేశాన్ని అర్థం చేసుకొని ప్రాథమిక హక్కులతో సంబంధం కల్పించుట. ప్రాథమిక హక్కులు ఎవరైనా ఉల్లంఘించినప్పుడు న్యాయస్థానానికి వెళ్లి న్యాయం పొందవచ్చు అని తెలియుట.

మరియు హక్కులు ఉల్లంఘించిన వారికి తగిన కఠిన శిక్ష విధించడం జరుగును ఉదాహరణలతో తెలియజేయాలి. ఉదా: ప్రభుత్వ పాఠశాలలో ఏదేని జాతి, ధర్మం, మతం, లింగం మొదలగు అంశాల ఆధారంగా పాఠశాల ప్రవేశానికి నిరాకరించినచో, మరియు 14 సంవత్సరముల లోపు బాల బాలికను గనులలో గాని బలవంతపు పనికి నియమిస్తే వాటిని ప్రాథమిక హక్కుల ఉల్లంఘన అంటారు దీని ద్వారా నేరం చేసిన వారికి తగిన శిక్ష కూడా విధించబడుతుంది.

**3 కృత్యం:** ఇక్కడ కొన్ని చిత్రాలను అందించడం జరిగింది. ఆ చిత్రాలు ఏ హక్కులకు సంబంధించినవి ఇందులో మనకు ఏది కావాలి ఏది అవసరం లేదు అని ప్రతి ఒక్క బొమ్మను గమనింప చేయాలి.

ఈ చిత్రాలు ప్రాథమిక హక్కులు కర్తవ్యాలకు సంబంధించి చిత్రాల ద్వారా వాటిని అర్థం చేసుకోవాలి మరియు తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలి ఏది మంచి ఏది చెడు అనే తార్కిక ఆలోచనతో అర్థం చేసుకొని తమ దైనందిన జీవితంలో కర్తవ్యాలు హక్కులను గౌరవించి వాటిని పరిరక్షించు బాధ్యత మనందరిపై ఉన్నదని తెలియుట.

**4 కృత్యం:** ఈ కింద కొన్ని వాక్యాలను ఇవ్వబడినది దాని ఎదురుగా అవును, కాదు అని ఇవ్వబడినది వాక్యాలు చదివి అవును అన్నచోట (✓) గుర్తు వేసి కాదు అన్నదానికి(✕) గుర్తు సూచించండి. మీ తోటి వారితో చర్చించండి అందరితో పంచుకోండి.

విధులను ఎందుకు పాటించాలి వాటిని మనం రాజ్యాంగపరంగా వాటిని తప్పనిసరి చేసాము. అని పిల్లలకు అర్థం చేసుకొని పాటించుటకు ప్రోత్సహించాలి.

ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతను నిర్వహిస్తే దేశానికి మనం ఇచ్చు కానుక అని అందరూ అర్థం చేసుకొనుట. ఉదా: జాతీయ పతాకం జాతీయ గీతం, చారిత్రక కట్టడాలు, దేశ సమైక్యత కాపాడుట మొదలగునవి.

**5 కృత్యం:** విధులు (కర్తవ్యాలు) పాటించకపోతే హక్కులను అడుగుట లేదా అనుభవించు హక్కు మనకు లేదు అనే విషయంపై చర్చ పోటీ ఏర్పాటు చేసి అందరూ చర్చలో పాల్గొన్నట్లు చేయుట.

తరగతి పిల్లలకు చర్చ పోటీ ఏర్పాటు చేసి పిల్లల అభిప్రాయాన్ని పంచుకొనునట్లు ఒక వేదికను ఏర్పాటు చేయాలి ప్రాథమిక హక్కులను పొందటమే కాకుండా వాటిని కాపాడే బాధ్యత మనందరి బాధ్యత అని తెలుపుట సుస్థిర సమాజాన్ని పొందడానికి ప్రతి ఒక్కరూ తమ తమ కర్తవ్యాలను పాటించాలి. శాంతి మరియు ఆదర్శ సమాజాన్ని పొందడానికి తప్పక విధులను పాటించాలని తెలుపుట.

**6 కృత్యం:** మీ పాఠశాల మరియు గ్రామంలో మీరు చేయదగు ప్రాథమిక హక్కులు ఏవి? వాటిని పట్టి చేయండి ఉపాధ్యాయులతో చర్చించండి.

పరిసర పరిరక్షణ, చారిత్రక కట్టడాల రక్షణ, మహిళల కు గౌరవమిచ్చుట, వీటి గురించి చర్చించి స్థానికంగా మనం నివాసం ఉంటున్న ప్రదేశంలోనే మన ప్రాథమిక విధులను తప్పక నిర్వహించవచ్చు అని పిల్లలకు అవగాహన పరుచుట.

**మూల్యాంకనం-**అభ్యసనా పత్రం 37 లోని కృత్యాలలో రెండు మరియు ఐదవ కృత్యాలను మూల్యాంక కృత్యాలుగా పరిగణించవచ్చును.

**అభ్యసనాంశం 23**

## 26.రాష్ట్ర నిర్దేశనా సూత్రాలు

| |
|---|
| **అభ్యసన ఫలితం:** రాష్ట్ర నిర్దేశించిన సూత్రాల గురించి తెలుసుకొనుట |

**ఉద్దేశాలు:**

- సంక్షేమ రాష్ట్రంగా స్థాపించుటకు పౌరుల నీతి నియమాలు మరియు ప్రణాళికను జారీ చేయు సందర్భాలలో రాష్ట్ర నిర్దేశనా సూత్రాలను ప్రభుత్వం పరిగణిస్తుంది దానిని తెలుసుకోవడం.
- వీటిని జారీ చేయుట తప్పనిసరి కాకున్ననూ సమయం సందర్భానుసారంగా పౌరుల ఉన్నతి కోసం రాష్ట్ర నిత్యాశన సూత్రాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించవచ్చు అని తెలియట.

**అభ్యసన పత్రం 38**

**1 కృత్యం:** చుట్టుప్రక్కల సముదాయంలో కనబడు సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వారిని గమనించి వాళ్లు ఎందుకు వెనుకబడ్డారు అనే విషయంపై తోటి విద్యార్థులతో చర్చించి ఒక తీర్మానానికి రావడానికి పిల్లలకు అవకాశం కల్పించుట.

**2 కృత్యం:** రాష్ట్ర నిర్దేశించిన సూత్రాలను రాష్ట్రాలు అమలు చేయడం తప్పనిసరి కాదు మరియు దాన్ని అమలు చేయడానికి న్యాయస్థానానికి ఫిర్యాదు చేయుటకు వీలు లేదు దీనికి సంబంధించిన విధంగా.

రాష్ట్ర నిర్దేశినా సూత్రాలను తప్పనిసరిగా అమలు చేయవచ్చా?

లేదా అవసరం లేదా అనే విషయాలపై పాఠశాల యందు చర్చ పోటీని ఏర్పాటు చేసి తర్వాత దాని బాగోగులు గురించి ఆలోచించండి.

**3 కృత్యం:** మహిళలు వెనుకబడిన వారు వయోవృద్ధులకు మరియు పిల్లలకు సంబంధించిన ఏదైనా ఐదు రాష్ట్ర నిర్దేశినా సూత్రాలను పట్టి చేయండి

పైన కనబరిచిన మూడు కృత్యాలలో అభ్యసనకు సహకరించు వారు తగిన మార్గదర్శనం ఇవ్వాలి.

**మూల్యాంకనం-**అభ్యసనా పత్రం 38 లోని కృత్యాలలో రెండు మరియు ఐదవ కృత్యాలను మూల్యాంకన కృత్యంగా పరిగణించవచ్చును.

**అభ్యసనాంశాలు 24**

**26.మన రక్షణ దళాలు**

**అభ్యసనా ఫలితం:** భారతదేశ రక్షణాదళాలైన భూసేన, వాయుసేన నౌకాసేన దళాల గురించి తెలియట.

**ఉద్దేశాలు:**

- రక్షణా దళాలు దేశంలో శాంతి భద్రతలు కాపాడుతూ దేశాన్ని అంతర బాహ్య శత్రువుల నుండి రక్షణ కల్పిస్తుందని తెలియుట.
- సైన్యానికి చేరడం ద్వారా కానీ సైన్యంలో చేరకుండా అనేక మాధ్యమాల ద్వారా కూడా సైన్యానికి బలం ఆత్మస్థైర్యం కలిగించవచ్చని తెలుసుకొందురు.

**అభ్యసనా పత్రం 39**

**1 కృత్యం:** దేశానికి సైన్యం ఎందుకు అవసరం? ఎందుకు కావాలి? ఉపాధ్యాయులతో అందరూ చర్చించండి దాని ప్రాధాన్యతను తెలుసుకోండి.

కొన్ని సందర్భాలలో దేశానికి సైన్యం ఎంత అవసరమో అర్థం చేసుకొని అవగాహన చేసుకోండి. ఉదా: యుద్ధ కాలపు సందర్భాలు

**2 కృత్యం:** కింది పట్టికలో అదనపు రక్షణ దళాలు మరియు సహాయక రక్షణ దళాల పేర్లను ఇవ్వడం అయినది వాటిని సరి అయిన రీతిలో వర్గీకరించండి.

భూ సేన, నౌకాసేన మరియు వాయుసేన మాత్రమే కాకుండా అదనపు రక్షణ దళాలు కూడా దేశ రక్షణకు కార్యరూపం వహిస్తాయి. మరియు NCC మరియు రెడ్ క్రాస్ సంస్థలు దేశ రక్షణకు సహాయకంగా ఉంటాయి సైన్యానికి సేవ చేస్తాయి. వీటిని పిల్లలకు అవగాహన పరుచుట.

**3 కృత్యం:** NCC, రెడ్ క్రాస్, గృహ రక్షక దళాలు లేక మీ ఊరిలోని ఎవరైనా సైనికులు ఉంటే మీ పాఠశాలకు ఆహ్వానించి భారత సైనిక దళాలు వాటి కార్యాలు మరియు మీరు చేయు పనుల గురించి సవివరంగా తెలుసుకొని చర్చించి సంపూర్ణ విషయాలను తెలుసుకోండి. వారితో సంవాదం జరపాలి.

పిల్లల జతలో NCC మరియు రెడ్ క్రాస్ గృహ రక్షక దళాలు మొదలగు సేవా సంస్థలలో పని చేస్తున్న వారిని ఆహ్వానించి పాఠశాలలో వారి ద్వారా సంవాదం ఏర్పాటు మరియు చర్చను ఏర్పాటు చేయాలి.

**4 కృత్యం:** నీకు భారత రక్షణ దళాలలో చేరడానికి నీకు ఇష్టమా? ఎందుకు? మీ అభిప్రాయాన్ని తెలుపుట.

**5. కృత్యం:** పిల్లల కోరిక మేరకు తమ అభిప్రాయాన్ని పంచుకోవడానికి అవకాశం కల్పించాలి ఒకవేళ పిల్లలు డాక్టర్ ఇంజనీరు ,పోలీస్, ఐఏఎస్ మొదలగు వేర్వేరు సేవలలో చేరాలి అనగా ఆ సేవల ద్వారా మనం ఎలా దేశానికి సేవ చేయవచ్చు అని తెలుసుకుంటారు.

**మూల్యాంకనం**-అభ్యసనా పత్రం 39 లోని కృత్యాలలో ఒకటవ కృత్యాన్ని ఐదవ కృత్యాన్ని మూల్యాంకన కృత్యంగా పరిగణించవచ్చు.

**28 సమాజ విజ్ఞానం అభ్యాసనముకు అనుకూలించే విధానాలు**

అభ్యసనం అంటే ఉపాధ్యాయులు బోధించిన విషయాలన్నీ నేర్చుకోవడం కాదు అభ్యసనకు పిల్లలే క్రియాశీలులై పాల్గొని తమ అనుభవాల ద్వారా తమ జ్ఞానాన్ని పొందుటనే అభ్యసనం అంటారు. పిల్లలు గుంపు చర్చలకు సహకరించి వారి జతలో తమ అనుభవాన్ని పంచుకొని సహ అభ్యసనతో పాల్గొని వ్యక్తిగతంగా మరియు గుంపులలో అభ్యసించిన ఎడల ఉపాధ్యాయులతో ఆత్మీయంగా ఆత్మవిశ్వాసంతో అన్ని విధానాలలో పిల్లలు సృజనాత్మకతతో అభ్యసిస్తారే కానీ పూర్తిగా ఉపాధ్యాయుల మీదనే ఆధారపడరు.

1. కథ నిరూపణ విధానం
2. యువజన విధానం
3. పాఠ్యపుస్తకం యొక్క పాఠం అవలోకనం/విమర్శ చర్చ

4. చర్చా విధానం

5. సమస్య పరిష్కార విధానం మూలాధార విధానం

6. శిశు కేంద్రీత ఉపన్యాస (ఉపాధ్యాయుల కేంద్రీతం కాకుండా జాగ్రత్తగా ఉపయోగించాలి) పద్ధతి

7. ఘటక (యూనిట్) పద్ధతి

8. విచక్షణా విధానం

9. యాత్ర /క్షేత్ర పర్యటన విధానం, పాత్రభినయం /నాటకాభినయ విధానం

10. క్షేత్ర అధ్యయనం

11. ప్రయోగం

12. క్రీడా విధానం

13. ప్రశ్నోత్తర విధానం

14. అన్వేషణ /పరిశోధన

15. సమీక్ష /సందర్శనం

16. విశ్లేషించుట

ఉపాధ్యాయులు ప్రతినిత్యం అభ్యసనా స్వరూపాన్ని అర్థం చేసుకొని ఏ విధానం ద్వారా సులభంగా గుణాత్మకంగా విద్యార్థులకు అభ్యసనను నేర్పవచ్చనే స్వరూపాన్ని అర్థం చేసుకొని ప్రణాళికను వేసుకొని చేసినచో వారి ఆశయాలు నెరవేరక తప్పదు ఇటువంటి ఆశయాలు గల ఉపాధ్యాయులు మాత్రం ఉత్తమ సామాజిక వ్యవస్థను రూపొందించడంలో విద్యార్థులను సిద్ధం చేయగలరు.

**వివిధ వివరాలు సంబంధించిన వనరులను వినియోగించుట.**

నిరంతర అధ్యయనకారులు మాత్రమే అధ్యాపకులు అనిపించుకుంటారు "మనం తెలుసుకున్నది కేవలం పిడికెడంత తెలుసుకోవాల్సింది కొండంత" అనే సామెత ప్రకారం మనం ఎంత నేర్చిన నేర్చుకోవాల్సింది చాలా ఉంది, అనే విషయం మనకు గుర్తుండాలి. అంతేకాకుండా పిల్లల ద్వారా నేర్చుకోవాల్సింది చాలా ఉంటుంది అన్వేషణ, ఆత్మావలోకనం మరియు పిల్లలకు అవసరమయ్యే అన్నింటిని ఉపాధ్యాయులు తమ దక్షత సామర్థ్యాన్ని పెంచుకుంటారు.

పరిణామకారిగా తరగతి నిర్వహణ ఆకర్షితమగు అభ్యసనను వర్ణించుటకు గాను అనేక సాధనా తంత్రాలు సహకారిగా ఉంటాయి అందులో కొన్ని దినపత్రిక, వారపత్రిక, మాసపత్రిక మొదలగు సమాచార మాధ్యమాలలో వచ్చు పాఠాలకు పూరకంగా విషయ, చిత్ర అంకె అంశాలను కత్తిరించి జాగ్రత్తగా ఉంచుకున్నట్లయితే అవి ఉపయుక్త అభ్యసనా సాధనాలు అవుతాయి. సాధనా తంత్రాలైన రేడియో దూరదర్శన్, కంప్యూటర్, O.H.P ప్రొజెక్టర్లను తగు సందర్భాలలో అభ్యసనకు యోగ్యమయ్యే విధంగా ఉంటాయి.

పాఠశాల గ్రంథాలయంలో ఉన్న వివిధ గ్రంథాలను ఉపాధ్యాయులు చదివి పిల్లలు చదవడానికి అవకాశం కల్పించాలి.

**కొన్ని ప్రముఖ గ్రంథాలు:**

1. భూగోళ సంగాతి- భాగ 1,2 మరియు 3
2. చిన్నారి/పిల్లల విశ్వ కోశం-7 సంపుటాలు డా "నిరంజన్"
3. సచిత్ర ఇతిహాసం
4. ప్రాచీన భారతదేశం
5. సమగ్ర భారత చరిత్ర
6. భారత రాజ్యాంగం.

ఇవే ముఖ్యమైన గ్రంథాలను పొందిన ఒక చరిత్ర/రాజ్యశాస్త్రం/భూగోళం, ప్రయోగం పొందిన పాఠశాల సమాజ విజ్ఞానాన్ని అత్యంత ఉన్నత ప్రమాణాలతో అభ్యసన కల్పించవచ్చు.

**కృత్యాలు కల్పించడం మరియు గుంపు రచన:**

పరిణామక్రమంగా అభ్యసనం అనుకూలించుటకు నిరంతర కృత్యాలు తరగతి గదులలో లోపల బయట రూపొందించుకోవలసిన అవసరం ఉంది.

అయితే కృత్యాల కోసం కృత్యాలు కాకూడదు తరగతిలోనే అపోహలను తొలగించి జ్ఞానాన్ని పొందడానికి అనుకూలించు కృత్యాలు అలవర్చుకోవాలి ఉద్దేశాల కృత్యం ద్వారా అభ్యసన మార్గం సరళంగా రూపు మారాలిగాని మరింత కష్టం కాకూడదు వివిధ రీతుల కృత్యాలను ఏర్పాటు చేసుకోవాలి ఈ కృత్యాలకు కొన్ని పూర్వసిద్ధతకు అవకాశం కల్పించాలి. విద్యార్థులను ఏ గ్రూపులో ఉంచాలి అభ్యసన సమయంలో ఎవరు సహాయకులుగా ఉంటారు. ఎవరు గుంపు నాయకులుగా ఉంటారని పిల్లలే తీర్మానించి నిర్ణయం తీసుకునే అవకాశం కల్పించాలి. గుంపు అభ్యసనలో ఆశయాలు ఉద్దేశాలను సాధించుటకు వ్యక్తిగత గమనాన్ని ఉంచాలి. ప్రతి సందర్భాలలోనూ పిల్లల సహజ ప్రవృత్తి అయిన కుతూహలం ప్రశ్నించు మనోభావం కలిగిన జ్ఞానానికి ప్రేరణనిచ్చు కృత్యాలను సిద్ధం చేసి ఎక్కువ అవకాశాలను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో

- కృత్యాలు సులభంగా ఉండాలి
- కృత్యాలు అభ్యసన అంశాలకు పూరకంగా ఉండాలి
- విద్యార్థులందరికీ పాల్గొనడానికి అవకాశం ఉండాలి.
- కృత్యాల తర్వాత విద్యార్థుల అభిప్రాయాలను సంగ్రహించాలి.
- వివిధ దశలకు గాను వివిధ కృత్యాలు ఉండవచ్చును.
- అభ్యసన అవలోకన మరియు వెనుకటి నివేదికలు ప్రత్యేక కృత్యాలు అవసరమైతే వాటిపై గమనం ఉండాలి.

**కృత్యాలను సృజించడానికి కొన్ని ఉదాహరణలు:**

ప్రస్తుత విద్యా వ్యవస్థలో అభ్యసనార్ది కేంద్రిత అభ్యసనకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది కంఠపాఠ అభ్యసనం నుండి బయటకు వచ్చి నిజమైన అభ్యసనకు అభ్యసనార్థిని ఆహ్వానించు పద్ధతి అమలైనది.

అభ్యసనానికి కావలసిన సౌకర్యాలను అందించువారు తయారు చేసుకున్ననూ వారి తయారీకి అనేక సమస్యలు రావచ్చును వాటిని సమర్థంగా సమస్యల నుండి బయటకు రావడానికి అనేక మార్గోపాయాలను అలవర్చుకోవాల్సిన సందర్భాలు ఎంతైనా ఉంది.

అభ్యసనార్థియందు వ్యక్తిగత సహపాటి గుంపు లేదా కృత్యాలను ఇవ్వాలి కొన్ని సందర్భాలలో మొత్తం తరగతికే కృత్యాలను ఇవ్వవలసి ఉంటుంది.

**1. అభ్యసన ఆశ్రయకృత్యాలు:**

సమాజ విజ్ఞానంలో వచ్చు వంశపారపర్యాలు, వాస్తు శిల్పాలు పరిపాలన అంగాలు, భూమి యొక్క పై పొరలు, సస్య సంపద, జంతు సంపద, సమాజ విజ్ఞానులు ఇలా ఏదైనా ఒక ఘటకానికి చేరిన అంశాలను కార్డులో వివరంగా రాయటం. వాటిని నిర్దిష్టమైన స్థలాలలో పెట్టి పిల్లలను నాలుగు లేదా ఐదు గుంపులుగా కార్డులకు అనుగుణంగా రచించి కార్డు పెట్టిన స్థలాలకు ప్రతి గుంపు క్రమంగా వెళ్లాలి అక్కడి విషయం చదివి తమలో తాము చర్చించుకోవాలి. తర్వాత ముందున్న కార్డు దగ్గరకు చలించాలి కార్డు ఉన్న స్థలమే ఆశ్రయం ఉపన్యాస పద్ధతి తప్పనిసరి అని అనుకున్నట్లయితే దానిని తప్పించి ఈ విధానం అనుసరించడం జరగాలి,

**2. మన గుంపు పరిణిత గుంపు అభ్యసనం (HOME GROUP -EXPERT GROUP)**

ఇక్కడి గుంపు నందు మొదటి దశలో ఐదు లేక ఆరు పిల్లల గుంపును ఏర్పాటు చేయాలి ఈ గుంపు మన గుంపు అని ప్రారంభంలో ఈ గుంపుకు పనిలేదు అంతిమంగా ఈ గుంపుకు పని ఉంది రెండవ దశలో మీ గుంపులోనే సంఖ్యలను ఒక్కొక్కరికి ఇవ్వవలెను అదే సంఖ్య వారు ఒక్కొక్క గుంపును ఏర్పాటు చేసుకుంటారు ఇది పరిగణించు గుంపు పరిగణించని గుంపు తమకు అందించిన ఒక

అభ్యసనాంశం గురించి కూలంకుషంగా చర్చించబడుతుంది ఇచ్చిన విషయంపై పరిగణించబడుతుంది ఉపాధ్యాయులు ప్రతి గుంపుకు చలిస్తూ చర్చకు అనుకూలిస్తారు.

తర్వాత తిరిగి వచ్చిన సభ్యులు తర్వాత తమ అసలు గుంపుకు వెళ్లి తాము చర్చించిన విషయాలను తమ అసలు గుంపుతో చర్చించి పంచుకుంటారు అంతిమంగా ఎక్కువ వివరణ కోసం ఉపాధ్యాయులను సంప్రదించవచ్చును ఉపన్యాస పద్ధతి తప్పనిసరి అని అనుకున్నచో వారికి దానిని తప్పించడానికి ఈ విధానం అత్యంత ప్రభలమైనది.

**3. సహపాటి కృత్యాలు**

ఇద్దరు సహపాటి మధ్య సమాజ విజ్ఞానంలో వచ్చు రాజవంశాలు, వాస్తు శిల్పాలు, పరిపాలన అంగాలు, భూమిపై పౌరలు, సస్య సంపద, జంతు సంపద సమాజపు విజ్ఞానుల పేర్లను కాగితంలో రాసి వాటిని ఎంపిక చేసుకోవడానికి చెప్పాలి అలాగే సహపాటి గుంపులలో చేరుకోవాలని సూచించుట అక్కడ ఆ విషయాన్ని చర్చించవచ్చును.

**4. గుంపు కృత్యాలు**

గుంపు కృత్యాలలో ఇద్దరు విద్యార్థుల గుంపు ముగ్గురు విద్యార్థుల గుంపు ఇలా గరిష్టంగా 10 విద్యార్థుల గుంపులను సృజించటం జరుగును. ఈ గుంపులకు సమాజ విజ్ఞాన పట్యంలో వచ్చు అనేక రాజు రాణి పరిపాలకుల పేర్లు, స్థలాలు, యాత్రికులు, సంఘసంస్కర్తలు, దేశ నాయకులు, దేశాల, రాష్ట్రాల రాజధానులు, గ్రహాలు, నక్షత్రాల రాశులు/ గెలాక్సీ మున్నగు పేర్లను ఇవ్వవచ్చును.

అభ్యసించు వారిని గుంపులుగా విభజించి అభ్యసన అంశానికి సరిపోవు కృత్యాలను కల్పించాలి ప్రతి గుంపుకు తమదైన బాధ్యత చర్చాంశాలు ఇవ్వాలి ప్రతి గుంపులోనూ చర్చలో పిల్లలు పాల్గొనడానికి గమనిస్తూ తగు మార్గదర్శనాలను ఇవ్వాలి.

గుంపులో పిల్లలకు పాల్గొనుటకు మరియు అక్కడ జరిగే ఆటంకం తగిన సలహాలు అందిస్తూ పరస్పర అభ్యసనకు ఎక్కువగా ప్రాధాన్యత కల్పించాలి.

ప్రస్తుతం సమాజ విజ్ఞానంలో పాఠ్యపుస్తకంలో ఇటువంటి గుంపు చర్చ మరియు సమగ్ర వివరాలతో కృత్యాలు ఉంచి అవి పిల్లల అభ్యసనా కొరతలను తీర్చుకోవడానికి మరియు వారి పూర్వజ్ఞానంతో తమకు తామే జ్ఞానాన్ని పొందడానికి అవకాశాలు మెండుగా ఉంటాయి.

**ఉదా:**

1. దేవాలయం, మసీదు లేక భౌతిక కట్టడాలను సందర్శించి అక్కడి వైశిష్టం నమోదైన కృత్యాలు మరియు గ్రామపంచాయతీ లేక అలాంటి ఏదైనా కేంద్రానికి సందర్శించి అక్కడ జరిగే సభ లేక ఇతర ప్రక్రియలు తెలుసుకొని నమోదైన కృత్యాలు.
2. వివిధ చిహ్నాలు జంతు, వృక్ష సంపద, పక్షులు, నాణ్యాలు, వివిధ దేశాల పథకాలు, మొదలగు చిత్రాలను సేకరించి ప్రదర్శించు కృత్యాలు.
3. ఒక కృత్యములో కార్యక్రమంగా మాదిరి ఒకదానిని వీక్షిస్తూ చర్చించి తీర్మానించు అవకాశాలు కల్పించాలి.

పై సందర్భాలలో పిల్లల పలుకులు, పాల్గొనడం పరస్పర వినిమయం, సంవహనం నమోదు చేయడం ప్రధానమైనవి. తనకు తెలిసిన జ్ఞానంతో కొత్త సందర్భాలలో ఆ జ్ఞానాన్ని పునః రచించుకొనుటకు సాధ్యమవుతుంది. అలాగే తమ జ్ఞానాన్ని తామే పొందడానికి సాధ్యమవుతుంది ప్రతి సందర్భంలోనూ పిల్లల పూర్వాపర వివరాలన్ని తెలుసుకొని వారి సామర్థ్యానికి తగిన కృత్యాలను కల్పించి గుణాత్మకమైన విద్యను అందించడానికి అందరు కృషిచేయాలి.

*****